RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 326 పేజీలు - 04 వెల - 05/- బుధవారం 7 ఆగష్టు 2024



# జనసేనలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు..

**అందరం కలిసి అభివృద్ధికి కృషి చేద్దాం.!**
**-కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్.**

ఆంధ్ర ప్రగతి మంగళగిరి ఆగస్టు 06:
జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో విశాఖ వైసీపీ నుంచి భారీగా జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. విశాఖ నగరం పట్ల పలు అంశాలను ప్రస్తావించారు. విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించుటలో అందరం కలిసి పోరాడుదాం అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పార్టీలో చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. వైసిపి విశాఖ నగరంలో తుడిచిపెట్టి పోయిందని , నిజాయితీగల , నాలాంటి వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారనిఈ సందర్భంగా వంశీ గుర్తు చేశారు. కార్యక్రమంలో 42వ వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి ఆళ్ల లీలావతి శ్రీనివాస్, 59వ కార్పొరేటర్ శ్రీమతి పుర్రె పూర్ణ శ్రీ సురేష్, 43 వార్డ్ కార్పొరేటర్ శ్రీమతి పెద్ది శెట్టి ఉషశ్రీ, , 47 కార్పొరేటర్ శ్రీమతి కంటిపాము కామేశ్వరి దంపతులు, మాజీ కార్పొరేటర్ శ్రీమతి కోవగాపు సుశీల, మాజీ ఎస్ కే ఎమ్ ఎల్ చైర్మన్ శ్రీ జెర్రిపోతుల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోదులపాటి శ్రీ ఉమా మహేష్ , సీనియర్ నాయకులు ,పెద్దలు శ్రీ మహేశ్వర రెడ్డి, సత్యనారాయణ, డాక్టర్ పావని,పార్టీలో చేరారు.

# రూ.7226 కోట్ల కేంద్ర నిధులు

**ఏపీలో కూటమి ప్రభుత్వానికి కేంద్రంలో ఎన్డీయే సర్కార్ ఇవాళ మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే ఈసారి కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు సాయం చేయనున్నట్లు ప్రకటించిన కేంద్రం.అన్నట్లుగానే ఇవాళ ఓ కీలక నిర్ణయం వెలువరించింది. రాష్ట్రంలో జాతీయ రహదారుల పనుల కోసం ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.7226 కోట్ల మొత్తం ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు వెలువరించింది.**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06:
జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ద్వారా ఈ మొత్తం ఖర్చు చేస్తుంది.దేశవ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టే జాతీయ రహదారుల నిర్మాణ పనుల కోసం కేంద్ర ఉపరితల రవాణామంత్రిత్వ శాఖ ఇవాళ వార్షిక ప్రణాళిక విడుదల చేసింది. ఇందులో ప్రతీ రాష్ట్రంలోనూ జాతీయ రహదారి పనుల కోసం ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపిన నిధుల వివరాలను ప్రకటించింది. దీనిలో మహారాష్ట్ర, బీహార్, యూపీ తర్వాత ఏపీకే రూ.7226 కోట్ల భారీ మొత్తం ఖర్చు పెట్టేందుకు కేంద్రం అంగీకరించింది. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు వచ్చిన ప్రతిపాదనల మేరకు ఈ నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది.కేటగిరీ వన్ జాతీయ రహదారి ప్రాజెక్టుల కోసం ఈ నిధులు ఖర్చుపెట్టేందుకు మొత్తం 17 రాష్ట్రాలకు రూ.71112 కోట్ల కేటాయింపుకు కేంద్రం ఎంపిక చేసింది. ఇందులో మహారాష్ట్రకు అత్యధికంగా రూ.19023 కోట్ల నిధులు ఖరారు చేయగా.. ఆ తర్వాత బీహార్ కు రూ.10720 కోట్లు, యూపీకి రూ.7860 కోట్లు, ఏపీకి రూ.7226 కోట్లు కేటాయించారు. అలాగే కేటగిరీ 2 రాష్ట్రాల్లో తెలంగాణతో పాటు పలు రాష్ట్రాలున్నాయి. ఇందులో తెలంగాణకు రూ.5650 కోట్ల నిధులు కేటాయించారు.






# ఏపీలో యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు.!

ఏపీలో యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు చేసేలా చంద్రబాబు చర్చలు జరుపుతున్నారు. ఆన్ లైన్ ద్వారా యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో ఆన్ లైన్ చర్చలు జరిపినట్లుగా సీఎం ప్రకటించారు.
ఆంధ్రప్రదేశ్‌లో యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు యూట్యూబ్ ను ఆహ్వానించారు. యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్, గూగుల్ ఏపీ ఏసి హెడ్ సంజయ్ గుప్తాలతో చంద్రబాబు ఆన్ లైన్ సమావేశం నిర్వహించారు. లోకల్ పార్టనర్లతో కలిసి యూట్యూబ్ అకాడెమీ ఏర్పాటు చేయాలని ఆయన వారిని ఆహ్వానించారు. కంటెంట్, స్కిల్ డెలవప్‌మెంట్, ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా అకాడెమీలో పరిశోధనలు చేయవచ్చన్నారు. అమరావతిలో భాగమైన మీడియా సిటీలో దీన్ని ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆహ్వానించారు

# జగన్ కు 980 మందితో భద్రత అవసరమా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06: మాజీ సీఎం జగన్‌కు సరిపడా భద్రత కల్పిస్తున్నామని ఏపీ హోంమంత్రి అనిత అన్నారు. ఒక మాజీ సీఎంకు 980మందితో భద్రత అవసరమా? అని ప్రశ్నించారు.ప్రతిపక్ష హోదా, భద్రతపై రాజకీయ లబ్ధికోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారన్నారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తనకు వచ్చిన వినతుల్లో గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూదోపిడీ, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు ఉన్నట్లు తెలిపారు. జగన్ బాధితులు.. పులివెందుల నుంచి ప్రజా దర్బార్‌కు వస్తున్నారని ఈ సందర్భంగా అనిత వెల్లడించారు.తనకు భద్రతను పునరుద్ధరించాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించడంపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు అనిత స్పందించారు. “980 మంది అంటే ఒక చిన్న గ్రామంలో ఓటర్ల సంఖ్యంత. ఒక గ్రామ పంచాయతీ అంత సెక్యూరిటీ ఆయన అడుగుతున్నారు. మాజీ సీఎంగా ఆయనకు ఇవ్వాల్సిన భద్రతను ప్రభుత్వం కొనసాగిస్తోంది. సీఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తాం? భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకోండి.. కానీ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడికత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తర్వాత జగన్‌కు గుర్తొచ్చిందా? సీఎంగా ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకోలేకపోయారు? ఎన్నిసార్లు కోర్టు విచారణకు పిలిచినా.. ఏదో వంకతో హాజరు కాలేదు.. దీన్నిబట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతోంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా?” అని నిలదీశారు.

# వైసీపీ అధికారంలోకి వస్తే.. మా వాళ్లను నేను కూడా ఆపలేను.!

ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 06:
ఏపీ ప్రభుత్వంపై మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. విజయవాడలోని సన్‌రైజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులను జగన్ పరామర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్.. ఏపీలో అరాచక పాలన సాగుతోందన్నారు. వైసీపీ నేతలపై ఇష్టానుసారం దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. దాడులు చేసి ఏం సాధిస్తున్నారన్న వైఎస్ జగన్..ఇలాంటి వాటితో ఎవరూ భయపడరని అన్నారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందన్న వైఎస్ జగన్.. చంద్రబాబు గ్రాఫ్ వేగంగా పడిపోతోందని అన్నారు. పాలనపై ఫోకస్ చేయకుండా దాడులు ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ప్రతీకార రాజకీయాలు మంచివి కాదన్న వైఎస్ జగన్.. వీటిపై చంద్రబాబు ఓసారి ఆలోచించుకోవాలన్నారు.



ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలపై దాడులు చెడు సంప్రదాయమన్న వైఎస్ జగన్.. ఇవి ఇలాగే కొనసాగితే చాలా నష్టపోతారని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ వాళ్లను ఆపడం తన తరం కూడా కాదంటూ వైఎస్ జగన్ హెచ్చరించారు.



# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి.. బొత్సను ‘ఢీ’కొంటారా.?

ఆంధ్రప్రదేశ్ అమరావతి ఆగస్టు 06:
విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని ఖరారు చేసేందుకు ఆ పార్టీ నేతలు ఇప్పటికి రెండుసార్లు భేటీ అయ్యారు.. అయితే వారి మధ్య ఏకాభిప్రాయం రాలేదు..మొదట గండి బాబ్జి పేరు ప్రచారం జరిగినా.. ఆయన పోటీకి విముఖత చూపడంతో.. వైసీపీ అభ్యర్థి బొత్స సత్యనారాయణకు దీటుగా ఉండే అభ్యర్థి కోసం కూటమినేతలు వేట ప్రారంభించారు.**మిగతాది 2లో...**


## ఈ నెల 8న టీడీపీ పొలిట్ బ్యూరో సమావేశం

# నామినేటెడ్ పదవుల భర్తీపై చర్చ.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06:
తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం ఈ నెల 8వ తేదీన చంద్రబాబు అధ్యక్షతన జరగనుంది. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడ్డాక జరిగే తొలి పొలిట్ బ్యూరో సమావేశం కావటంతో నామినేటెడ్ పదవుల ఆశావహులు ఈ భేటీపై ఎంతో ఉత్కంఠగా ఉన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ సంస్థాగత వ్యవహారాలపై చర్చ జరగనున్నట్లు సమాచారం. విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిపైనా నిర్ణయం తీసుకోనున్నారు. ఉప ఎన్నిక బరిలో కూటమి తరఫున తమ అభ్యర్థిని నిలబెట్టాలని నిర్ణయించారు.



# మదనపల్లె దస్త్రాల దహనం కేసు సీఐడీకి అప్పగింత.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06:
మదనపల్లె సబ్కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసు విషయంలో డీజీపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసు దర్యాప్తును సీఐడీకి అప్పగించారు. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ కేసు మొత్తాన్ని మదనపల్లె పోలీసులు రెండ్రోజుల్లో సీఐడీకి అప్పగించనున్నారు. గత నెల 21న రాత్రి సబ్కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాలు దహనమైన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు 9 కేసులు నమోదు చేశారు. పలువురు ఉద్యోగులు, నేతలపై కేసులు నమోదు చేశారు. తాజాగా సీఐడీకి ఈ కేసు అప్పగించడంతో మరింత లోతుగా విచారణ జరపనున్నారు.

# మైనార్టీలను దగాచేసిన వైసిపి ప్రభుత్వం.!

**-2014-2019లో మైనార్టీల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట.**
**-2019-2024లో మైనార్టీ పథకాలను నిర్వీర్యం చేసిన జగన్.**
**-మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు.**
**-ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎమ్ డి ఫరూక్.**

**ఆంధ్రప్రగతి అమరావతి ఆగస్టు 6:**

రాష్ట్రంలో గత ఐదేళ్ల వైసిపి పాలనలో మైనార్టీల సంక్షేమం కు తీవ్ర విఘాతం కలిగిందని, మైనార్టీలందరినీ జగన్ ప్రభుత్వం దగా చేసిందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.2014-2019 టిడిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు.
స్వర్ణయుగంలా టిడిపి ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమం సాగిందని, 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలను పూర్తిగా నిలిపివేసి నిర్వీర్యం చేయడం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు.
రాష్ట్రంలో2011 జనాభా లెక్కల ప్రకారం 43.46 లక్షల మంది మైనార్టీలు ఉన్నారని అన్నారు.
ఇందులో ముస్లింలు 36.18 లక్షలు, క్రిస్టియన్ లో 6.83 లక్షలు, సిక్కులు 0.10 లక్షలు, బుద్ధిస్టులు 0.04 లక్షలు, జైనులు 0.27 లక్షలు, పార్సీలు 0.04 లక్షలు ఉన్నారని అన్నారు.టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి జన వికాస కార్యక్రమం,సిఎస్ఎస్ కింద 60:40 భాగస్వామ్యంలో భాగంగా రూ. 447.06 కోట్లు మంజూరు కాగా,రూ. 93.67 కోట్లతో 77 ప్రాజెక్టులను చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 10 జూనియర్ కళాశాలలు, 9 ఐటిఐ కళాశాలలు, 5 పాలిటెక్నిక్ కళాశాలలు, 18 రెసిడెన్షియల్ పాఠశాలలు, 35 హాస్టలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 16 ప్రాజెక్టులు పూర్తయ్యాయని,13 నిర్మాణంలో ఉన్నాయని 43 ప్రారంభం కాలేదు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెండింగ్ పనుల పూర్తిని గాలికి వదిలేసి,పనులన్నింటినీ నిలిపి వేశారని ధ్వజమెత్తారు.
విజయవాడలో రూ.80 కోట్లతో టిడిపి ప్రభుత్వం హజ్ భవనాన్ని మంజూరు చేస్తే వైసిపి ప్రభుత్వం హజ్ భవన నిర్మాణాన్ని అసలు



పట్టించుకోలేదనివిమర్శించారు.
ఉర్దూ భవనాలు, షాది ఖానాల నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం 342 ప్రాజెక్టులు మంజూరు చేశామని, 196 పూర్తయ్యాయని,146 ప్రారంభం కాలేదని,రూ. 83.15 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం కేవలం 46 ప్రాజెక్టను మంజూరు చేసి, 2 ను మాత్రమే పూర్తి చేయడం మైనారిటీల పట్ల ఆ పార్టీకి ఉన్న వైఖరి స్పష్టం అవుతుందని అన్నారు.
కడపలో హజ్ భవనం నిర్మాణం కోసం రూ. 24 కోట్లు మంజూరు చేసామని,రూ. 15 కోట్లతో 80 శాతం పనులు పూర్తి అయినప్పటికీ, టిడిపి ప్రభుత్వం చేపట్టిందన్న ఒకే ఒక కారణంతో సీఎంగా తన సొంత జిల్లా కేంద్రంలో జగన్ హజ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడం సైకో పాలనకు అద్దం పట్టిందని విమర్శించారు.
గుంటూరులో క్రిస్టియన్ భవనం నిర్మాణం కోసం రూ. 16 కోట్లు మంజూరు చేసి,రూ. 10 కోట్లతో 50% పనులు టిడిపి ప్రభుత్వం పూర్తి చేస్తే, వైసీపీ ప్రభుత్వం ఆ పనులను పూర్తిగా నిలిపివేసిందని అన్నారు.రాష్ట్రంలో 648 వక్ఫ్ ఇన్స్టిట్యూషన్స్ నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ. 57.58 కోట్లతో పనులు చేపట్టి 60 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని, మూడు షాపింగ్ కాంప్లెక్స్ లను రూ. 1.65 కోట్లతో చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ స్కీంల పనులన్నింటినీ వైసిపి ప్రభుత్వం పూర్తిగా డిస్కంటిన్యూ చేసిందని ఫరూక్ విమర్శించారు.
రాష్ట్రంలో గ్రాంట్ రూపంలో 2014 -2019 కాలంలో 977 చర్చిల నిర్మాణానికి రూ. 70.36 కోట్లు నిధులు మంజూరు చేసి,377 పనులు పూర్తి చేయడం జరిగిందని ఇందుకోసం రూ. 56.55 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మిగిలిన పనులను చేపట్టకుండా వైసిపి ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసి మైనార్టీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు.
మైనార్టీలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు బ్యాంకు లింకేజీ ద్వారా రాయితీతో కూడిన వివిధ స్కీములను టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టి 48892 మంది లబ్ధిదారులకు రూ.278.44 కోట్ల లబ్ధి చేకూర్చడం జరిగిందని, మైనార్టీలకు శిక్షణ ఉపాధి కల్పన కింద 41088 మందిలబ్ధిదారులకు రూ.53.89 కోట్లు ఖర్చు చేశామని, ప్లేస్మెంట్ లింక్డ్ కింద క్రిస్టియన్ మైనార్టీలకు స్వయం ఉపాధి శిక్షణకు 2814 మంది లబ్ధిదారులకు రూ.0.95 కోట్లు టీడీపీ ప్రభుత్వం 2014-2019 లో ఖర్చు చేయగా,ఈ స్కీములన్నింటినీ కూడా దుర్మార్గపు వైసిపి ప్రభుత్వం డిస్కంటిన్యూ చేసిందని అన్నారు.రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం చంద్రబాబు సీఎంగా కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో, సైకో జగన్ నాయకత్వంలో రాష్ట్రంలోనే మైనార్టీ లందరూ తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, మైనార్టీ సంక్షేమ పథకాలు అన్నీ నిర్వీర్యం అయ్యాయని అన్నారు.
కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనార్టీల సంక్షేమం కోసం, అవసరమైన అన్ని సంక్షేమ పథకాలు అమలు కోసం వడివడిగా టిడిపి - జనసేన -బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు.

# జడ్‌ప్లస్ ఉన్నా జగన్‌కు అభద్రతాభావం ఎందుకు.?

## -మంత్రి నారాలోకేశ్.!

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06:
జెడ్ ప్లస్ భద్రత ఉన్నా.. ఇంకా జగన్ కు అభద్రత ఎందుకని మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు. ఇప్పుడు జగన్ కు 58 మంది భద్రతతో పాటు 2ఎస్కార్ట్ బృందాలు, 10మంది సాయుధ గార్డుల భద్రత ఉందంటూ ఆయన ట్వీట్ చేశారు. కాన్వాయ్?లో 2 అత్యాధునిక ల్యాండ్ క్రూయిజర్ బులెట్ ప్రూఫ్ కార్లు ఉన్నాయిని వెల్లడించారు. ఇవి సరిపోవు అన్నట్లు ఇంకా 986 మందితో భద్రత ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు.వైసీపీ సామాజిక మాధ్యమాల్లో ఈటీవీ లోగోతో నడుపుతున్న పలు ఫేక్ ప్రచారాలను లోకేశ్ తీవ్రంగా ఖండించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో తన దోపిడీ ఆగిపోయిందని జగన్ తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఎద్దేవా చేశారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వంపై ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఫేక్ జగన్ చేస్తున్న ఫేక్ ప్రాపగాండాకి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. పొరుగు రాష్ట్రంలో రుణాల కోసం బ్యాంకు ఎదుట ఉన్న రైతులను ఏపీలో అంటూ తమకే సాధ్యమైన రీతిలోజగన్ గ్యాంగ్ ఫేక్ చేసి తప్పుడు ప్రచారం చేస్తోందని తప్పుబట్టారు.



అత్యాధునిక రక్షణ పరికరాలు, నివాసం చుట్టూ 30 అడుగుల ఎత్తున ఇనుప గోడకంచె, బుల్లెట్ ప్రూఫ్ క్రూయిజర్ వాహనాలు.. మూడు షిఫ్టుల్లో 986 మంది భద్రతా సిబ్బంది.. ఇదంతా ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్? గురించి అనుకుంటే పొరపాటే! మాజీ సీఎం జగన్ ఏర్పాటు చేసుకున్న భద్రతకు సంబంధించిన లెక్కలివి. అయితే ఎన్నికల్లో ఓడిన జగన్? తాజాగా తన భద్రతను పునరుద్ధరించాలని, జూన్ 3వ తేదీ నాటికి 900 మందితో ఉన్న భద్రతను పునరుద్ధరించాలని హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయడం గమనార్హం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని పిటీషన్ దాఖలు చేశారు.జగన్?కు భద్రత తగ్గించారన్న వాదనను పోలీసు శాఖ, ప్రభుత్వ వర్గాలు కొట్టిపారేశాయి. వ్యక్తిగత భద్రత తగ్గించారని హైకోర్టును జగన్ ఆశ్రయించిన నేపథ్యంలో.. నిబంధనల మేరకు జగన్‌కు భద్రత కేటాయించామని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. జగన్‌కు జెడ్ ప్లస్ భద్రత కొనసాగుతుందని అధికారులు తేల్చి చెప్పారు. సీఎం హోదాలో అదనంగా ఇచ్చే భద్రత మాత్రమే తగ్గించామని పోలీసు శాఖ వెల్లడించింది. అయితే, సీఎం హోదా భద్రత ఇవ్వడం కుదరదని అధికారులు తెల్చి చెప్పారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి.. బొత్సను 'ఢీ'కొంటారా.?

*(మొదటి పేజీ తరువాయి)*

విశాఖ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. దింతో బొత్స సత్యనారాయణను ఢీకొట్టాలంటే అంగబలం, ఆర్థిక బలంతో పాటు సామాజిక వర్గ సహకారం కూడా ఉండాలని భావించిన కూటమి నేతలు.. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ వియ్యంకుడు పీలా గోవింద సత్యనారాయణ పేరును ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది.. స్థానిక సంస్థల కోట ద్వారా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు విశాఖ రూరల్ జిల్లాలోనే ఉన్నాయి.. ఈ క్రమంలో రూరల్ జిల్లాకు చెందిన పీలాను పోటీకి దింపితే.. విజయావకాశాలు మెండుగా ఉంటాయనే భావనలో కూటమి నేతలు ఉన్నారట..బలమైన గవర సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్న పీలాను బరిలోకి దింపితే బీసీ వర్గాలకు చెందిన నేతలందరూ సహకరిస్తారని కూటమినేతలు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో గవరతో పాటు బీసీలు ఎక్కువగా ఉండడంతో.. వారంతా సహకారం అందిస్తారని.. అందుకే పీలా పేరును అధిష్టానానికి పంపామని టిడిపిలోని కీలక నేతలు చర్చించుకుంటున్నారు.. మరోపక్క బొత్స సత్యనారాయణ ఇప్పటికే గ్రౌండ్ వర్క్ చేస్తున్నారట.. ప్రజాప్రతినిధులు అందర్నీ కలుస్తూ మద్దతు కూడా కట్టుకుంటున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. మొత్తంగా విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రసవత్తరంగా ఉండబోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు..

# ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రాకి కేంద్రం సాయం చేయాలి.!

**-రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది,,**
**దీనిపై శ్వేత పత్రాన్ని కూడా విడుదల చేశాం.**
**-అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక చొరవ చూపాల్సి ఉంది.**
**-లోక్ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు.**

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 6:
ఆర్థిక కష్టాల్లో ఉన్న ఆంధ్రాకి కేంద్రం సాయం చేసి ఆదుకోవాలని, అభివృద్ధిని మెరుగుపరిచేందుకు సహకరించాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కేంద్రాన్ని కోరారు. రాష్ట్ర ఆర్థిక దుస్థితిని తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే శ్వేతపత్రం విడుదల చేసిందని ఈ పత్రాలను అందజేస్తామని చెప్పారు. మంగళవారం లోక్ సభలో లోక్సభలో ఆర్థిక బిల్లుపై జరిగిన చర్చలో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రసంగించారు.ఏపీ ఆర్థిక కష్టాలతో



కొట్టుమిట్టాడుతోందని.. కేంద్రమే గట్టెక్కించి ఆదుకోవాలని, ప్రస్తుతం మా ప్రభుత్వం కేంద్రంతో పనిచేయటానికి ఉందని అదనపు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ ఖర్చులు రూ.1.64లక్షల కోట్లు కాగా రెవెన్యూ, రూ.1.45లక్షల కోట్లు,, ఈ ఏడాదిలో రూ.19వేల కోట్ల లోటు స్పష్టంగా ఉందని తెలిపారు. రాష్ట్ర అప్పు 2019లో రూ.3.75 లక్షల కోట్లు కాగా అది కాస్తా 2024కి రూ.9.74ల కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వృద్ధిరేటు గణనీయంగా తగ్గిపోయిందని,. ఏపీలో వృద్ధిరేటు 13.5 నుంచి 10.5శాతానికి పడిపోయిందని వెల్లడించారు. వ్యవసాయ వృద్ధిరేటు 16నుంచి 10శాతానికి తగ్గిపోయిందిని అన్నారు. ఐదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడింది..వృద్ధిరేటు దిగజారింది. రాష్ట్ర ద్రవ్యోల్బణం 4.5శాతం నుంచి 6శాతాన్ని మించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కేంద్రం ఏపీపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. రెవెన్యూ లోటు, అప్పుల భారం నుంచి బయటపడేందుకు చేయూత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన ఆధారితమైన రైతులు, చేనేత కార్మికులను మరింతగా ఆదుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో ఆక్వా ఎగుమతులు 70శాతం ఏపీ నుంచే జరుగుతున్నాయని,, ఈ పరిస్థితిలో పీఎం మత్స్య సంపద యోజన కింద ఆక్వా రైతులను ప్రోత్సహించాలని కోరారు. ఏపీకి ప్రత్యేక నిధులు ఏమీ ఇవ్వడం లేదని, పూర్వోదయ పథకానికి కేంద్ర బడ్జెట్లో రూ.62వేల కోట్లు కేటాయించారని, కోస్తా ప్రాంతంలో పెద్ద రాష్ట్రం గనక ఏపీకి ఎక్కువ నిధులు వస్తాయని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక క్యాపిటల్ గెయిన్స్ పై పన్ను విషయంలో పునరాలోచన చేయాలని, ఆరోగ్య, బీమా పాలసీలపై 18శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించాలని, టెక్స్టైల్ రంగాన్ని ఆదుకొనేందుకు పత్తి దిగుమతులపై సుంకాలు తగ్గించాలని అన్నారు. ఆర్థిక రంగం నుంచి గతంలో చెల్లించాల్సిన పన్నుల విధానాన్ని ఎత్తివేయాలి" అని విజ్ఞప్తి చేశారు.

# ప్రతినీటి బొట్టును ఒడిసిపట్టి.. ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ఈప్రభుత్వ లక్ష్యం.!

## -రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు డా.ఎన్.రామానాయుడు.

ఆంధ్ర ప్రగతి అమరావతి, ఆగస్టు06:
రాష్ట్రంలో అందుబాటులో ఉండే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ఈప్రభుత్వ ప్రథమ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు డా.నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం లోని మంత్రివర్యుల చాంబరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని కాలువలు,డ్రైన్లలో పూడికతీత చేపట్టలేదని దానివల్ల నేడు నీటి ప్రవాహానికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.నేడు రాష్ట్రంలోని జలశయాలన్నీ జలకళను సంతరించుకుని కళకళలాడుతున్నాయని అన్నారు.పోతిరెడ్డి పాడు నుండి నీటిని తీసుకుని శ్రీశైలం కుడి కాలువ,హంద్రీనీవా,కెసి కాలువల ద్వారా రాయలసీమ సాగు,తాగునీటి అవసరాలను తీర్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.వరదనీరు వృధాగా సముద్రంలోనికి పోకుండా అన్ని రిజర్వాయర్లను పూర్తిగా నీటితో నింపాలని జలవనరుల శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి రామానాయుడు మీడియాకు వివరించారు.

ప్రకాశం బ్యారేజి నుండి కుడి,ఎడమ కాలువల ద్వారా కృష్ణా డెల్టాకు పూర్తిగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రామానాయుడు చెప్పారు.సాగునీటి ఎద్దడిని అధికమించేందుకు వీలుగా ఖరీఫ్ పంటను సాధ్యమైనంత ముందుగా వేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశామని తెలిపారు.శ్రీశైలం,నాగార్జున



సాగర్,పులిచింతల,పట్టిసీమ నుండి నీటిని తీసుకుని కృష్ణా డెల్టాకు పూర్తి స్థాయిలో నీటిని అందించడం జరుగుతోందని చెప్పారు. వ్యవసాయం,అభివృద్ధి సంక్షేమం ఈప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు.

గత ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి కాలువలు,డ్రైన్లలో తట్టమట్టి కూడా పూడిక తీయకపోవడంతో నేడు సాగునీటి పారుదలకు అనేక ఇబ్బందులు ఎదురువు తున్నాయని మంత్రి రామానాయుడు చెప్పారు.అదే విధంగా లాకులు,షట్టర్లకు కనీసం గ్రీసు కూడా పూయక పోడవంతో అవన్నీ దెబ్బతిని పనిచేయని పరిస్థితుల్లో ఉన్నాయని అన్నారు. అదే విధంగా ఏటిగట్లు,కాలువగట్లు బలహీనమై గండ్లుపడే పరిస్థితులు నెలకొన్నాయని అలాంటివన్నీ గుర్తించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.జిల్లా కలక్టర్ నేతృత్వంలో రెవెన్యూ,పోలీస్,తాగునీటి సరఫరా,జలవనరుల శాఖ అధికారులతో బృందాలు ఏర్పాటు చేసి ఏటిగట్ల పటిష్టతకు చర్యలు తీసుకోవాలని చెప్పామన్నారు.ఎస్ఇ మొదలు ఎఇ వరకూ అధికారులు,సిబ్బంది అంతా దీనిలో చురుగ్గా పనిచేయలని ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి చెప్పారు.
విధి నిర్వహణలో అలక్ష్యం వహించిన కృష్ణా జిల్లా ఎస్ఇ ప్రసాద్ బాబు ఇఎన్సికి సరెండర్.

ప్రకాశం బ్యారేజి నుండి కృష్ణా డెల్టాలోని కుడి,ఎడవ కాలువలకు పూర్తి స్థాయిలో నీటిని అందించాలని ఆదేశించగా కృష్ణా జిల్లా ఎస్ఇ ప్రసాద్ బాబు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇఎన్సికి సరెండర్ చేసినట్టు జలవనరుల శాఖామాత్యులు డా.ఎన్.రామా నాయుడు చెప్పారు.గత 31న ఎస్ఇలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కృష్ణా డెల్టాకు కృష్ణానది పరివాహక ప్రాంతం,పట్టిసీమ,ప్రకాశం బ్యారేజిలో అందుబాటులో ఉన్ననీటిలో 16వేల 500 క్యూసెక్కుల నీటిని కుడి,ఎడమ కాలువల ద్వారా సాగునీటికి సరఫరా చేయాలని ఆదేశించామని తెలిపారు.అదే సమయంలో పులిచింతల నుండి నీటిని డ్రా చేసుకోవాలని చెప్పగా ఈనెల 1వతేదీన 14వేల క్యూసెక్కులు,2న 15వేలు,3న 12వేలు,4న 10వేలు, 5వతేదీన 11వేల క్యూసెక్కుల నీటిని కాలువల ద్వారా విడుదల చేశారని వివరించారు. సాగునీటి విడుదలలో ఎస్ఇ పూర్తిగా నిర్లక్ష్యం వహించారని గమనించి ఇఎన్సికి సరెండర్ చేసినట్టు స్పష్టం చేశారు.

# గోవిందపల్లిలోని ఫ్యాక్షన్ పికెట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 06: నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ శిరివెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోగల గోవిందపల్లి ఫ్యాక్షన్ పికెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఇక్కడి పరిస్థితులను గ్రామ ప్రజలతో అడిగి తెలుసుకుని మీకు పోలీసులు అండగా ఉంటారని ఏదైనా సమస్య ఉంటే పోలీస్ వారిని సంప్రదించాలని గొడవలకు దూరంగా ఉంటూ మీరు మీ కుటుంబాలు సంతోషంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సంతోష్ ఇన్స్పెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.




# నేర నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ను విస్తృతంగా నిర్వహించాలి

## -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా .

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 06:
నంద్యాల జిల్లాలో నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా మరియు విహెచ్ఎఫ్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ గారు ప్రథమనంది ఆలయ పరిసర ప్రాంతాలు, వై జంక్షన్ ,సంజీవనగర్ గేట్ ,నందమూరి నగర్ , వై.యస్.ఆర్ నగర్, ఎస్బిఐ కాలనీ , ఎన్జీవోస్ కాలనీ మొదలగు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు వారి సిబ్బంది నిర్వహించడం ద్వారా నేర నేతరణ జరుగుతుందని, మరియు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడం జరుగుతుందని, మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలైన అక్రమ మద్యం ,గంజాయి, ఇసుక ,పిడిఎఫ్ రైస్ మొదలగునవి అరికట్టవచ్చని తెలియజేశారు. రాత్రి గస్తీని పెంచి దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మరియు నేర చరిత్ర కలవారి కదలికలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని గస్తీ సిబ్బందిపై పోలీస్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసులలో భాగంగా జిల్లా ఎస్పీ పర్యటిస్తున్న సందర్భంలో కొంతమంది వ్యక్తులు ఎస్పీ గారు వచ్చి నంద్యాల పట్టణంలో కొందరు సెల్ఫోన్ షాప్ యజమానులు సరైన ధ్రువపత్రాలు లేకుండా సిమ్ కార్డులు మరియు ఐ ఎం ఈ ఐ నంబర్లు మార్పు చేస్తూ విక్రమాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పీ దృష్టికి రావడంతో విచారణ జరిపి వాటిపై చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎన్జీవోస్ కాలనీ నందు కొంతమంది వ్యక్తులు తమ మోటార్ సైకిల్ లకు నంబర్ ప్లేట్ లేకుండా మరియు బుల్లెట్ వాహనాలకు పంపిణీ సైలెన్సర్ లేకుండా అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను బిగించుకుని శబ్ద కాలుష్యం చేయిస్తున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని ఎస్పీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి సంతోష్ , ఇన్స్పెక్టర్ రవీంద్ర , రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, మంజునాథ్ , స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.






# మండల అభివృద్ధికి సమన్వయంతో కృషి

## -తహసీల్దార్ తో సమావేశం అయిన ఎంపీపీ.




ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగష్టు 06: శిరివెళ్ల మండల అభివృద్ధి పై రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని మండల తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి. పుష్ప కుమారిని ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం కోరారు. ఇటీవల బదిలీపై శిరివెళ్ళకు వచ్చి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ని ఎంపీపీ నాయక మహమ్మద్ వసీం మర్యాదపూర్వకంగా కలిసి పాలనాపరమైనటువంటి అంశాలు, మౌలిక వసతులు తదితర వాటిపై చర్చించారు. శిరివెళ్ల మండలంలో కేసీ కెనాల్ తెలుగుగంగ ఆయకట్టు భూములు అధికంగా ఉన్నాయని సాగు నీటి వనరులు తదితర అంశాలపై చర్చించారు. తహసిల్దార్ బి పుష్ప కుమారి ని పూల మాల అందించి పట్టు శాలువాలతో సన్మానం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మండల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం తాసిల్దార్ తో పేర్కొన్నారు. నూతన కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేందుకు మండల ప్రజలు క్యాస్ట్ ఇన్కమ్ ఇతర సర్టిఫికెట్ల కోసం ఆన్లైన్లో అప్లై చేశారని సూచించారు. వన్ బి అడంగల్ డిజిటల్ సైన్ వంటి రెవెన్యూ సేవలు ఎన్నికల నియమావళి లో భాగంగా పెండింగ్ లో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి పరిశీలించి త్వరితగతిన నిర్ణయం తీసుకొని రైతులకు విద్యార్థులకు న్యాయం చేయాలని సూచించారు. ఎంపీపీ వెంట ఎంపీటీసీ లు ఈవో పి ఆర్డి నాగేంద్రుడు, ఆవుల చాంద్, నాయక్ జాఫర్, పసుల ప్రతాప్, నాయక్ జావిద్, ఐరన్ మార్ట్ మహా భాష, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ సేవలు చిరస్మరణీయం

## -డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్.
## -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 6: అగష్టు 6 న మొట్ట మొదట యాంటీబయాటిక్ పెన్సిలిన్ మందు కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ జయంతి సందర్భంగా డోన్ పట్టణంలో డోన్ ప్రభుత్వ వైద్యశాల నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్ అద్యక్షతన ప్రముఖ ప్రపంచ మొట్ట మొదటి యాంటీబయాటిక్ పెన్సిలిన్ కనుగొన్న శ్రీ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ జి. కళ్యాణ్ బాబు, డాక్టర్ భవానీ భాయ్, హెడ్ నర్స్ వి. మంజుల, అన్సర్,మాబ్బి,ఆశ , సుప్రియ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్, సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని, డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్,సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.



శ్రీ సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గారు స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6 ఓ రైతు కుటుంబంలో జన్మించారు. ఈయన తండ్రి హుగ్ ఫ్లెమింగ్, తల్లి గ్రేసీ స్టిర్లింగ్ మోర్టన్. ఫ్లెమింగ్ జీవ శాస్త్రవేత్త మరియు వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజైములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీబయోటిక్ పెన్సిలిన్ ఈయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశాడు. అతి గొప్ప ఆవిష్కరణగా కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది "పెన్సిలిన్". పెన్సిలిన్ వల్ల ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలిగించింది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహుమతిని పొందారు. ఈయన మార్చి 11, 1955 స్వర్గస్తులైనారు. ప్రపంచానికి ఆరోగ్యాన్ని అందించిన ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు అనేక పరిశోధనలు చేసి దేశానికి సేవ చెయ్యాలని డోన్ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఎస్. మహమ్మద్ హనీఫ్ ,సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల్లో వెండి పతకం సాధించిన నంద్యాల బాలుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 6:
ఈ నెల 3వ తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్ సబ్ జూనియర్ U/18 కేటగిరీలో నంద్యాల పట్టణం ఘట్టాలు నగర్ కు చెందిన పాణ్యం మదార్ వలి కుమారుడు షేక్.మహమ్మద్ రయాన్ వెండి పతకం సాధించాడు. ఈ అబ్బాయి పట్టణంలోని మార్నింగ్ స్టార్ పాఠశాలలో ఒకటవ తరగతి విద్య అభ్యసిస్తున్నాడు.



# మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలకు

## టిడిపి నాయకులను ఆహ్వానించిన మహేష్ బాబు ఫ్యాన్స్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 06:
సినీ హీరో మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఈపూరి రాజశేఖర్ మరియు వారి మిత్రబృందం కలిసి 9 వ తేదీన సినీ హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా నంద్యాల శ్రీరామ్ థియేటర్ నందు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం మరియు సాయంత్రం కేక్ కటింగ్ నిర్వహించడం జరుగుతుంది దానికి ప్రత్యేక ఆహ్వానితులుగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ని , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారిని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎబినేజర్, ఈశ్వర్ , ఇల్లూరు భూపాల్, ఈ మునయ్య , మద్దిలేటి, రాయచూరు శ్రీనివాసులు , రమణ , సాయి విజయ్, దిలీప్ , గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

# 78వ పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించండి

## -జిల్లా అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్.


ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 06:
జిల్లాలో ఈనెల 15వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పంద్రాగస్టు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పెద్ద ఎత్తున నిర్వహించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలందరిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఇఓ, ట్రైబల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.
వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శనలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను చివరి వరకు వుండకుండా ముందస్తుగా పూర్తి చేసుకోవాలని జేసీ సూచించారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను సూచించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే పంపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితాను సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.
ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, డిఆర్ఓ ఎ. పద్మజ, ఆర్డీఓ మల్లికార్జున రెడ్డి తదితర జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శిల్పా సేవాసమితి కార్యక్రమాలను నిలిపివేసినందుకు ప్రయత్నాలు చేస్తున్న టిడిపి నాయకులు

**-గెలిచినా ఓడినా శిల్పా సేవాసమితి సేవలు కొనసాగుతాయి. -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 06:
గత 25 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో నంద్యాలలో శిల్పాసేవాసమి ప్రజలకు సేవలను అందిస్తున్నది. ఇందులో భాగంగా గత 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా మహిళాభివృద్ధిని కాంక్షిస్తూ శిల్పా మహిళా సహకార్ బ్యాంకున్న నెలకొల్పి అతితక్కువ వడ్డీలకు రుణాలను అందజేస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూత అందిస్తున్నది. ఇందులో భాగంగా నేడు 135 మంది మహిళలకు 21 లక్షల18వేల రూపాయల విలువగల చెక్ ను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అలాగే టైలరింగ్లో శిక్షణ పొందిన 20 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. నంద్యాలలో తాము గెలిచినా ఓడినా శిల్పా సేవసమితి సేవలు కొనసాగుతాయని



పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ...గత 13 సంవత్సరాలుగా శిల్పా మహిళా సహకార్ బ్యాంకున్న నిర్వహిస్తూ అనేక మంది పేద మహిళలకు అతి తక్కువ వడ్డీలకు రుణాలను అందజేస్తూ వారిని ఆర్థికంగా భలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. నంద్యాలలో శిల్పా సేవాసమితి ఆద్వర్యంలో చేస్తున్న సేవాకార్యక్రమాలను నిలిపివేయాలని అధికార టీడీపీ నాయకులు ఒత్తిడి చేస్తున్నారని, ఇందులో శిల్పా సహకార్ సూపర్ మార్కెట్లు, ఉచిత మినరల్ ప్లాంట్లను మూసేయాలని వారు చెబుతున్నారన్నారు. తాము గెలిచిన ఓడినా నంద్యాలలో శిల్పా సేవాసమితి ద్వారా సేవలను కొనసాగిస్తామనితెలిపారు. శిల్పా మహిళా బ్యాంక్ అభివృద్ధికి మహిళలు సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, శిల్పా సేవాసమితి సబ్బంది లక్ష్మినారాయణ, సహదేవుడు, మహిళలు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డి.. నోరు అదుపులో పెట్టుకో.!

**-ఏపీ ఉద్యోగ సంఘాల నేతల హెచ్చరిక.**



ఆంధ్ర ప్రగతి విజయవాడ ఆగస్టు 06:
కూటమి ప్రభుత్వంపై ఏపీ ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉద్యోగ సంఘాల నేతలు తప్పుబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా కాకముందే చంద్రశేఖరెడ్డి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఐదేళ్ల పాటు జీతాలు, వేతనాలు సకాలంలో ఇవ్వకుండా గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగులను ఇబ్బందులు పెట్టిందని, ఆ ప్రభుత్వంలో సలహాదారుడిగా ఉన్న చంద్రశేఖర్ రెడ్డి ఆనాడు జగన్తో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. చంద్రశేఖర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. ఉద్యోగులకు అన్యాయం జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు శివారెడ్డి ప్రశ్నించారు. కొత్త ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. జీతాలు ఇవ్వని జగన్తో ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఒకటో తేదీనే జీతాలు పడుతున్నాయని చెప్పారు. ఉద్యోగుల కష్టనష్టాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో తమ వంతు సహకారం ఉంటుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంలో ఉపాధ్యాయులపై ఎన్నో కేసులు పెట్టారు. రివర్స్ పీఆర్సీ వేసి ఉద్యోగులకు అన్యాయం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు గౌరవం లభిస్తోంది" అని ఏపీ ఎన్జీవో నేత విద్యాసాగర్ అన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 6:
నంద్యాల స్థానిక దేవనగర్ నందుగల ఎన్ఎండి ఫిరోజ్ కార్ డ్రైవర్ నాగ దాసరి మధు కుమార్తె నాగ దాసరి ఏంజలీనా పుట్టినరోజు సందర్భంగా వారి స్వగృహం నందు జరిగిన పుట్టినరోజు వేడుకల్లో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ సీపీఐ రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక.



ఆంధ్ర ప్రగతి వెల్దుర్తి ఆగస్టు 06: వెల్దుర్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంపన్న గౌడ్. సీపీఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ మండల కమిటీ ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇచ్చిన మాట రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తక్షణమే రైతులకు ఖరీఫ్ సీజన్లో 20వేల రూపాయలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది తక్షణమే మన రాష్ట్రంలో కూడా రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నాం. రైతులకు కౌలు రైతులకు పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.

## జగన్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన గోనె ప్రకాష్ రావు.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 6:
ఏపీ , తెలంగాణ రాష్ట్రాల్లో రావణాసురుడు, శిశుపాలుడి పాలన పోయిందని మాజీ ఆర్టీసీ చైర్మన్ గోనె ప్రకాశ్ రావు అన్నారు. ఏపీ సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాదర్బార్ లు నిర్వహించి మంత్రి లోకేష్ సీఎం చంద్రబాబు ప్రజలకు మంచి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం అసలు ప్రజల సమస్యల గురించి పట్టించుకోలేదని మండిపడ్డారు. బంధువులే తనకు తెలియదంటూ సీబీఐ కోర్టుకు అబద్దాలు చెప్పిన దుర్మార్గుడు జగన్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
తెలంగాణలో ప్రైవేటు భూమి అయినా కొనుగోలు చేసి ఏపీ మంచి అతిథిగృహం నిర్మించాలని సూచించారు. జన్మభూమి లాంటి కార్యక్రమాలను చంద్రబాబు చేపడితే విదేశీ విరాళాలు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 36 హత్యలు జరిగాయని చెబుతున్న జగన్ వాటి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఏపీలో రాష్ట్రపతి పాలన పెట్టాలని డిమాండ్ చేసిన జగన్ కు సిగ్గు ఉందా? అని ప్రశ్నించారు. ప్రజల నుంచి పూర్తి మెజారిటీ వచ్చాక రాష్ట్రపతి పాలన ఎలా అనుమతిస్తారని వ్యాఖ్యానించారు. దేశంలోని ఏ ముఖ్యమంత్రి కూడా జగన్ లా పరదాలు కట్టుకుని పర్యటించలేదన్నారు.

# పాఠశాల విద్యలో ఏపి మోడల్ గా ఉండేందుకు చర్యలు చేపట్టండి.!

**-కెజిబివి స్కూళ్లలో పూర్తిగా ప్రతిభ ఆధారంగానే పోస్టుల భర్తీ.**

**-గురుపూజోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం.**

**-పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష.**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 06:
పాఠశాల విద్యలో దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ఎపి మోడల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... కేవలం పాఠ్యాంశాల్లో మాత్రమేకాకుండా స్పోర్ట్స్, కల్చరల్ ఈవెంట్స్ లో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలకు తల్లిదండ్రులు, స్కూల్ కమిటీల భాగస్వామ్యంతో మోడల్ పేరెంట్ టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కెజిబివి స్కూళ్లలో టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, నూరుశాతం ఎకడమిక్ ప్రతిభ ఆధారంగా టీచర్లను ఎంపికచేయాలని ఆదేశించారు. ప్రతి తరగతికి కనీసం ఒకటీచర్ ఉండేలా టీచర్లను సర్దుబాటుచేయాలని సూచించారు. అతిత్వరలో స్కూల్ ఎక్రిడేషన్ ఫ్రేమ్ వర్క్ సిద్ధం చేయాలని, ఇందులో భాగంగా ప్రభుత్వస్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని కోరారు. ప్రతిస్టూడెంట్ కి ఒక యూనిక్ ఐడి కోడ్ ఇవ్వాలని, దీని ద్వారా విద్యార్థులకు అకడమిక్ ట్రాక్ రికార్డును అధ్యయనం చేసి వారికి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వందమందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు పంపిణీచేసే ఆక్స్ ఫర్డ్ డిక్షనరీల్లో గతంలో దొర్లిన తప్పులపై సమీక్షించి సరిచేయాలని సూచించారు. ఎక్స్ పీరియన్స్ లెర్నింగ్ లో భాగంగా పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఎక్విప్ మెంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 6 మైనర్ మీడియం విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంతోపాటు వారి మాతృభాష పై కూడా పట్టు సాధించేలా పాఠ్యాంశాల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా, రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పార్లమెంట్ కమిటీల్లో టీడీపీ ఎంపీలకు చోటు

**మాగుంట, వేమిరెడ్డి, లక్ష్మినారాయణ, పార్ధసారధి, కృష్ణప్రసాద్ లకు పార్లమెంట్ కమిటీల్లో స్థానం కేంద్రంలో టీడీపీకి ప్రాధాన్యత పెరిగిందని అంటున్న రాజకీయ వర్గాలు**



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 6:
ఎన్డీఏ కూటమిలోకి టీడీపీ చేరడంతో ఆ పార్టీ నేతలకు కేంద్రంలో ప్రాముఖ్యత పెరిగినట్లుగా కనబడుతోంది. ఇప్పటికే ఏపీ నుంచి ముగ్గురు ఎంపీలు కేంద్ర మంత్రులుగా ఉండగా, తాజాగా, ఐదుగురు టీడీపీ ఎంపీలకు పార్లమెంట్ కు చెందిన వివిధ కీలక కమిటీల్లో చోటు దక్కింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో మాగుంట శ్రీనివాసులు రెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీలో వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అంచనాల కమిటీలో పార్ధసారధి, ఓబీసీ కమిటీలో జి.లక్ష్మినారాయణ, ఎస్సీ, ఎస్టీ కమిటీలో కృష్ణప్రసాద్ స్థానం దక్కించుకున్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి హౌసింగ్ కమిటీలోనూ సభ్యుడుగా ఉన్నారు. అలాగే టీడీపీకి ఒక మంత్రిత్వ శాఖ స్థాయీ సంఘం చైర్మన్ పదవి కూడా లభించే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీఏ సర్కార్ మనుగడ చంద్రబాబు, నితీశ్ పై ఆధారపడి ఉంది అనేది అందరికీ తెలిసిన విషయమే. దీంతో ఈ ఇద్దరు నేతలు రాష్ట్రాల ప్రయోజనాలకు సంబంధించి పలు అంశాలను పట్టుబట్టి సాధించుకునే పరిస్థితి ఉందని అంటున్నారు.

# ఆగస్టు 15న ఏపీలో 100 అన్న క్యాంటీన్ల ప్రారంభం

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 6: ఏపీలో గత ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లను తిరిగి తెరిచేందుకు కూటమి ప్రభుత్వం ముమ్మరంగా కృషి చేస్తోంది. ఈ క్రమంలో ఆగస్టు 15న 100 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామని ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. రాష్ట్రంలోని 33 మున్సిపాలిటీల్లో ఈ 100 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, ఇక్కడ రూ.5 కే భోజనం లభిస్తుందని తెలిపారు. వచ్చే వారం రోజుల పాటు అన్న క్యాంటీన్లపై దృష్టి సారించాలని పురపాలక శాఖ కమిషనర్ కు సూచించారు. ఇటీవల ఎన్నికల్లో గెలిచిన అనంతరం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాక చంద్రబాబు సంతకాలు చేసిన ఫైళ్లలో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలు కూడా ఉంది. రాష్ట్ర విభజన జరిగాక... అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం 2014 నుంచి 2109 మధ్య కాలంలో 204 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. అయితే, వైసీపీ 2019లోకి అధికారంలోకి వచ్చాక మొత్తం 204 అన్న క్యాంటీన్లను మూసివేశారు. తాము అధికారంలోకి వస్తే మళ్లీ అన్న క్యాంటీన్లను తెరుస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ప్రతి చోట చెప్పారు.